

వివరాలు మెయిన్‌లో

**సిపిఐ జిల్లా మహాసభను విజయవంతం చేయండి**


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి


శుక్రవారం | 11 జూలై , 2025 | పేజీలు : 06




## నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లో స్వాగతం పలుకుతున్న పిచ్చి మొక్కలు...

### ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు..చెత్తాచెదారం దర్శనం..
### కొరవడిన పర్యవేక్షణ..పట్టించుకోని అధికారులు..

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు ఆదర్శంగా ఉండాల్సిన నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పిచ్చి మొక్కలతో చెత్తచెదారంతో నిండిపోయి దర్శనమిస్తుంది కలెక్టరేట్ కార్యాలయంలోని అన్ని సముదాయాల కార్యాలయాల మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు వేపుగా పెరిగాయి. అదేవిధంగా చెత్తాచెదారాన్ని కూడా అక్కడే పడేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపడుతున్నప్పటికీ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రత చేపట్టకపోవడం గమనార్హం. ప్రతినిత్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏదో ఒక శాఖకు సంబంధించిన సమీక్ష సమావేశం నిర్వహిస్తుంటారు. ఈ సమావేశాలకు మంత్రులు,ప్రజాప్రతినిధులు, కార్పొరేట్ చైర్మన్‌లు ఉన్నత అధికారులు వస్తూనే ఉంటారు, కానీ కలెక్టరేట్ ఆవరణ చుట్టుపక్కల పిచ్చి మొక్కలు స్వాగతం పలుకుతున్నాయి. ఎక్కడ చెత్త అక్కడే పేర్కు పోయింది. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోనే ఈ విధంగా పిచ్చి మొక్కలు దర్శనమిస్తుంటే జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయంలో పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.పిచ్చి మొక్కలు చెత్త చెదారంతో కూడిన ఆ ప్రాంతం ఉన్నత అధికారులకు కనపడటం లేదా అని కలెక్టరేట్ కు వచ్చి పోయే ప్రజలు చెవులు కొరుకుంటున్నారు.అసలే వర్షాకాలం ఈ కాలంలో పిచ్చి మొక్కలు ఎక్కడపడితే అక్కడ ఏపుగా పెరుగుతుంటాయి ఈ సందర్భంలో ఎప్పటికప్పుడు కలెక్టరేట్ ఆవరణలోని ఖాళీ స్థలాల్లో మొలుస్తున్న పిచ్చి మొక్కలను తొలగిస్తూ పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి కలెక్టరేట్ ఆవరణలో ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలను తొలగించి చెత్తాచెదారం లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.






### ఓటరు జాబితా తయారీలో
## బిఎల్‌ఒల పాత్ర ప్రధానం
### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/నందికొండ:** పారదర్శక ఓటరు జాబితా తయారీలో బూత్ స్థాయి అధికారుల పాత్ర కీలకమని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బూత్ స్థాయి అధికారులకి ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలలో భాగంగా గురువారం మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం, వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిఎల్ ఓలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు.తప్పులు లేని,పారదర్శక ఓటరు జాబితా తయారీలో బిఎల్‌ఓ ల పాత్ర ప్రధానమని, ఓటరు జాబితా తయారీలో అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా రూపొందించాలని, ప్రజాస్వామ్యానికి ఓట రూ జాబితా ముఖ్యమని,అర్హులుమాత్రమే ఓటరుగా ఉండేలా చూడాలని, నాయకుల ఎంపికలో ఇది ప్రముఖ పాత్ర పోషిస్తుందని తెలిపారు. అభివృద్ధి చెందిన ప్రజాస్వామ్యమైన భారత దేశంలో ఎన్నికల్లో ఓటరు జాబితా కీలకమన్నారు. శిక్షణ కార్యక్రమాన్ని బిఎల్‌ఓ లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ సందర్భంగా సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె అధికారులను ఆదేశించారు. వేములపల్లి తహసిల్దార్ హేమలత, నాయబ్ తహసిల్దార్ ప్రవీణ్, జిల్లా స్థాయి మాస్టర్ కోటయ్య, అంబటి శ్రీను, డిప్యూటీ తాహసిల్దార్ కోటేశ్వరి పాల్గొన్నారు.

## వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గురు పౌర్ణమి వేడుకలు సందర్భంగా నల్లగొండ పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో వైభవంగా భక్తులు పూజలు నిర్వహించారు. గురువారం వెబ్జామ్ నుంచే దేవాలయాలకు భక్తులు క్యూకట్టి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అందులో భాగంగా పట్టణంలోని శివాజీ నగర్ లో గల సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి వేడుకలు ఈరోజు ఘనంగా జరిగాయి నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి గారు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ గౌడ్ గారు గురు పౌర్ణమి సందర్భంగా దేవాలయంలో సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో అన్నదాన ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో వంగాల అనిల్ రెడ్డి, ఏదుల్ల మధుసూదన్ రెడ్డి, కోమటిరెడ్డి పృథ్వీధర్ రెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.





## 14న చలో తిరుమలగిరి

ప్రజాపక్షం/అడ్డగూడూరు : 14న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి వేలాదిగా ప్రజలు తరలిరావాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు నిమ్మనగోటి జోజి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ బహిరంగ సభకు మన అడ్డగూడూరు మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అన్ని గ్రామాల నాయకులు సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మనగోటి జోజి కోరారు. ఈ కార్యక్రమంలో కొప్పుల నిరంజన్ రెడ్డి, లింగాల నర్సిరెడ్డి, గుండిగ జోసఫ్, పాశం సత్యనారాయణ, పూల పెల్లి సోమిరెడ్డి, బాలెంల విద్యాసాగర్, సోమన్న పాల్గొన్నారు.

## చెక్కు అందజేత



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : ఆపదలో ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్ అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శివారెడ్డి గూడెం గ్రామానికి చెందిన నారి మానసకు గురువారం ఆయన రూ.40 వేల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, టింగిల్ కార్ వెంకటేష్ బాబు పాల్గొన్నారు.

## బిల్లులను అందించాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మండలంలోని యాద్గార్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు సకాలంలో బిల్లులు అందించేలా కృషి చేయాలని కార్యదర్శి విజయ్‌కుమార్‌ను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి మాట్లాడారు. ఇల్లులేని ప్రతి పేదవారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని ఎవరూ అధైర్యపడవద్దన్నారు. కార్యక్రమంలో ఎడ్ల సురేష్, చిమట ఆంజనేయులు, జానపాటి రమేష్, చిమట అచ్చాలు, బంటు రామ చంద్రు, కన్నెకంటి శ్రీనివాస్, అప్పనబోయిన సైదులు తదితరులు ఉన్నారు.


## బధిర విద్యార్థులకు జాబ్ మేళా

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్నైడర్ ఎలక్ట్రిక్ కంపెనీ హైదరాబాద్ వారు గురువారం జాబ్‌మేళా, అప్రెంటీస్‌షిప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన 16 మంది బధిర విద్యార్థులు అప్రెంటీస్‌షిప్‌కు ఎన్నికయ్యారు. వారికి 2 సంవత్సరాలు రూ.15వేలు స్టైఫండ్, భోజనం, రవాణా సౌకర్యాలు కల్పించనుందన్నారు. తరువాత కాలంలో అర్హులను రెగ్యులర్ జాబ్ లోకి తీసుకుంటారు. హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్ నాగభూషణం, ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, సమన్వయకర్త నల్లగంటి రామకృష్ణ, కట్ల వెంకటేశ్వర్లు, ఇరుగు మధుకర్, గొల్ల స్వామి, బంటు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పెన్షన్‌ల పెంపు పోరాటాన్ని ఉధృతం చేస్తాం

ప్రజాపక్షం/చౌటుప్పల్ : ఈనెల 17న వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి ఎచ్ పి యస్), ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, చౌటుప్పల్ మండల స్థాయి సదస్సు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎంఆర్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్‌బిర్రు మహేందర్ మాదిగ, వీహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ధరణికోట నరసింహ, ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామ కృష్ణ, ఎంఎస్‌పి, జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగలు పాల్గొంటున్నట్లు తెలిపారు. చౌటుప్పల్ మండల పరిధి గ్రామాల్లో ఉన్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు అధిక సంఖ్యలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ రూ.6000, ఇతర ఆసరా పెన్షన్లు రూ.4000, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు రూ.15000లు వెంటనే ఇవ్వాలన్నారు. హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించాలనీ, వీహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్రంలో వికలాంగులందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## క్రషర్ మైనింగ్ మాఫియాపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : పోచంపల్లి మండల వ్యాప్తంగా తీవ్ర కాలుష్యాన్ని సృష్టిస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్న క్రషర్ కంపెనీల గ్రానైట్ మైనింగ్ మాఫియా పై సంబంధిత శాఖ మైనింగ్ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకొని మైనింగ్ అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి డిమాండ్ చేశారు. క్రషర్ కంపెనీలు వెలిసిన గ్రామాల ప్రజల నుండి వస్తున్న తీవ్ర ఒత్తిడి నేపథ్యంలో ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలుపుతూ అధికారుల కళ్ళు కప్పి నిబంధనలకు అనుమతులకు విరుద్ధంగా గడువుతో, పరిమితులతో సంబంధం లేకుండా కొంత మంది అధికారులకు ముడుపులు చెల్లిస్తూ విచ్చలవిడిగా వెలసిన క్రషర్ కంపెనీలతో సంవత్సరాల తరబడి లక్షల కోట్లలో వ్యాపారాలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారనీ అనుమతులకు మించి వందల మీటర్ల కొద్దీ లోతుగా తవ్వతూ పెద్ద పెద్ద చెరువులను తలపించేలా అగాధాలు సృష్టిస్తున్నారనీ కొండలను గుట్టలను సైతం వదలకుండా పూర్తిగా నేలమట్టం చేయడమే కాక లోతైన భావులను గోతులను ఏర్పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి వాటిని పూడ్చేలా ప్రత్యామ్నాయ మార్గాలను సూచించి అక్రమ క్రషర్ మైనింగ్ మాఫియా పై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు కోరారు.

## ఉద్యోగుల హెల్త్ స్కీంతో ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలి

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: హెల్త్ స్కీంలలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఉద్యోగులు ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాలను సంరక్షించుకోవాలని టిఎన్‌జిఓఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె జానిమియా, శ్రీకంటి ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ శ్రీధర్‌రెడ్డి లు అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయంలో శ్రీకంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించిమాట్లాడారు. ఉద్యోగులకు కంటిచూపు చాల ముఖ్యమని పని ఒత్తిడితో చూపు మందగిస్తుందని అలాంటప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం భాగంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమైన వారికి ఈహెచ్‌ఎస్



కింద ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జిఓఎస్ జిల్లా సెక్రటరీ దున్న శ్యాంప్రసాద్, టింగో అధ్యక్షులు బి.వెంకటయ్య, సెక్రటరీ రవి, ఇంజనీర్స్ అధ్యక్షులు పొందు నాయక్, డాక్టర్ స్వాతి, వినయ్, ప్రవీణ్, కీర్తి, సాగర్, మధు, వెంకటయ్య, చంద్రయ్య, లక్ష్మణ్, పులి శ్రీనివాస్, రాజు, రజిత, ఎండి జానిమియా, కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## దాతల సహకారాంతో సామాజిక సేవలు

ప్రజా పక్షం/నల్లగొండ టౌన్: ఈ ఐజు వేస్తం స్పోటి కార్యాలయంలో హెఐవి భాదిత విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్,బుసిరెడ్డి పాండెషన్‌ల సహకారాంలో 50 మంది వివిధ ప్రభుత్వ పాఠాశాలలో చదివే వారికి స్కూల్ బ్యాగ్స్,నోట్ బుక్స్,డిక్షనరీ, గ్రామర్ బుక్స్,జామెట్రీ బాక్స్,



పెన్నులు,పెన్సిల్,రబ్బర్లు,చాక్ మాక్స్ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బుసిరెడ్డి పౌండేషన్ చైర్మెన్ పాండు రంగారెడ్డి,కస్తూరి ఫౌండేషన్ జిల్లా భద్యులు పిన్నింటి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యాక్రమాన్ని ఉద్దేశించి నేస్తం సొసైటి అధ్యక్షులు కట్టా వేంకన్న మాట్లాడుతూ గత 6 సంవత్సరాలుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పేద విద్యార్థులకు దాతల సహకారాంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపిపి దిలిప్ రెడ్డి, నేస్తం సొసైటి ప్రధాన కార్యదర్శి ఎం చామంతి, డిపిఎం సూధాకర్,ఐజిసి సంపత్,జలీల్, ఇనాయత్,ఎం. కృష్ణ,ఇరుగు మధు, గొవర్ధన్ గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌టిసి ఉచిత బస్సు రావాల్సిందే

ప్రజాపక్షం/బీబీనగర్ : తెలంగాణలో బిసి,ఎస్సి,ఎస్టీ రైట్స్ & రాజ్యాధికార సాధన జేపిసి రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు విద్యార్థులు బడిబాట పట్టాలంటే ఆర్టీసీ ఉచిత బస్సులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీబీనగర్ మండల ఎమ్మార్వోకు మండల బిసి,ఎస్సి,ఎస్టీ రైట్స్ & రాజ్యాధికార సాధన జేపిసి ఆధ్వర్యంలో రిప్రజెంటేషన్ అందజేశారు. ఈ సందర్భంగా బిసి,ఎస్సి,ఎస్టీ రైట్స్ & రాజ్యాధికార సాధన జేపిసి, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు వెలువర్తి శ్రీకాంత్ మహారాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 26 వేలకు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరిలో 90 శాతం మంది విద్యార్థులు తాము చదువుతున్న పాఠశాలకు దూరంగా నివాసం ఉంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ధర్మ సమాజ్ పార్టీ నాయకులు నరేష్ మహారాజ్, సంజీవ మహారాజ్, ఉపేందర్, ప్రకాష్, శ్రీరాములు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఫోటోగ్రాఫర్‌కూ కుటుంబ భరోసా



ప్రజాపక్షం/కోదాడ: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్స్ ఒక యూనిట్‌గా ఏర్పడి ఎవరైన మరణించిన లేదా ప్రమాదంలో గాయాలైన వారికి సహాయం అందించాలనే ఉద్దేశ్యంతో కుటుంబ బరోసా అనే బృహత్తర కార్యక్రమాన్నిచేపట్టినట్లు జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 138 మందికి ఆర్థికసాయం అందించడం జరిగిందన్నారు. పది రూపాయలు కుటుంబ భరోసా సభ్యులుగా ఉండి ప్రమాదానికి గురై గాయాలైన కోదాడ మండల ఫోటోగ్రాఫర్స్ శ్యామల సైదులు, పులి సైదులు, రాజేష్‌లకు కుటుంబ భరోసా ద్వారా ఆర్థికసాయం అందించినట్లు జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బొమ్మల వెంకన్న, కుటుంబ భరోసా ఇన్‌ఛార్జి గోట్టం రవి, కోదాడ మండల అధ్యక్షులు పిల్లుట్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి చేపూరి లక్ష్మణ్, బాబు స్టూడియో సురేష్, హరివర్మ, వీరబాబు, హమద్, నాగరాజు, సైదాచారి పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం బాధ్యత

ప్రజాపక్షం/కోదాడ: మొక్కల పెంపకం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కోదాడ మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. గురువారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాల లో తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సిజిఆర్) సంస్థ, యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో ఔషద మొక్కలు, కలబంద, నల్ల పసుపు, వాము మింట్ ప్లాంట్, రణపాల, మల్లె విటమిన్, తెల్ల ఉసిరి, నిమ్మగడ్డ, తమలపాకు, నల్లేరు, గోరింటా, షుగర్ ప్లాంట్, తులసి రకాల మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎక్ క్లబ్ ఫర్ మిషన్ లైఫ్ కమిటీల ద్వారా మొక్కలను పెంచడంలో శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ డిప్యూటీ ఫారెస్ట్ రెంజ్ ఆఫీసర్ ఎండి రఫీద్దీన్, సిజిఆర్ అడ్మిన్ ఆఫీసర్ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పి.అనుదీప్, ఎం.శంకరయ్య, కోటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్కేండేయ, ఉపాధ్యాయులు వీరబ్రహ్మాచారి, బడుగుల సైదులు, రవికుమార్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.





## వివేక ఫౌండేషన్ సామాజిక సేవా కార్యక్రమాలు

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** వివేక పౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పౌండేషన్ చైర్మన్ తీకుళ్ల సాయిరెడ్డి తెలిపారు. గురువారం వివేక పౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చివ్వెంలలో వేదవ్యాసమూర్తి జన్మదినం పురస్కరించుకుని ఘనంగా గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాసమూర్తి ప్రపంచానికి భగవద్గీత, భారతం, భాగవతం, ఇతిహసాలు, పురణాల ద్వారా గొప్ప జ్ఞానాన్ని అందించారని, అందుకే వారి పుట్టినరోజున దేశ్యవాప్తంగా గురుపౌర్ణమి జరుపుకుంటామని అన్నారు. అనంతరం పౌండేషన్ చైర్మన్ తీకుళ్లసాయిరెడ్డిని ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, చివ్వెంల గ్రామంలో గల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లక్షమంది విద్యార్థులకు ప్రేరణ కలిగించడమే లక్ష్యం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** లక్షమంది విద్యార్థులకు ప్రేరణ కలిగించడమే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ కృషి చేస్తుందని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో యువ వికాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు మిర్యాల సుధాకర్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సిటి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, లయన్స్‌క్లబ్ కార్యదర్శి గుండాల క్ష్మయ్య, పాశం అనంతరావు, వాకుండోతు వెంకన్న, పాఠశాల కరస్పాండెంట్ ప్రకాశ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మురళీధర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రౌండ్‌ను క్రీడలకే కేటాయించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంప్ గ్రౌండ్‌లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయవద్దని, మైదానాన్ని క్రీడలకే పరిమితం చేయాలని క్రీడాకారులు జిల్లా క్రీడాభివృద్ధిశాఖ అధికారి అక్బర్‌అలీకి గురువారం వినతిపత్రం అందచేసి మాట్లాడారు. వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం వల్ల ఎలాంటి క్రీడలు నిర్వహించుకునే అవకాశం ఉండదని, మైదానం కుచించుకుపోతుందని, క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్ ఆడేందుకు అవకాశం ఉండదని అన్నారు. కార్యక్రమంలో సైదులు, వెంకన్న, శ్రీను, ఆతీఫ్, హాజీ తదితరులు ఉన్నారు.



# రోగిప్రాణాలను కాపాడిన యశోద వైద్య బృందం




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రక్త నాళాల సమస్యలతో బదపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగి ప్రాణాలను వైద్య బృందం అత్యంత క్లిష్టతరమైన ఓ కేసులో హైదరాబాద్ కు చెందిన మలక్‌పేట్ యశోదా హాస్పిటల్ అనూహ్యమైన విజయాన్ని సాధించి ఓ నూతన అధ్యాయాన్ని సృష్టించారని యశోదా హాస్పిటల్ డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కే శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ చిదుర తెలిపారు. గురువారం నల్లగొండ పట్టణంలోని మనోహర హోటల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా చిట్యాలకు చెందిన గౌరు అరుణ 57 సంవత్సరాల మహిళ కుడి భుజంలో తీవ్రమైన నొప్పితో,వాపుతో యశోదా మలక్ పేట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అత్యవసర వైద్య చికిత్సా విభాగానికి వచ్చారని తెలిపారు. 23 గంటల వ్యవధిలోనే నిపుణులైన యశోదా హాస్పిటల్ మలక్ పేట వైద్య బృందం స్కానింగ్ చేసి ఆణెకు కుడి సబ్ క్లావియెన్ ఆర్టరీకి స్పెడొనేరీజం. రూప్చర్. ఉన్నట్లు నిర్ధారించారు.అనేక వైద్య శాఖల నిపుణుల సహకారంతో పోషకాహార చికిత్సలు, శరీర ద్రవ సంతులనం తదితర విభాగాలకు చెందిన సమర్థులైన వైద్య బృందాల సమర్థమైన చికిత్స ద్వారా అత్యవసర పరిస్థితిలో చికిత్సా విభాగానికి వచ్చిన 72 గంటల వ్యవధిలోనే రోగి పూర్తిగా కోలుకుని, ఆరోగ్యాన్ని పుంజుకుని ఆసుపత్రినుండి డిశ్చార్జ్ అయ్యిందన్నారు.ఈ విజయం మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్య బృందాల అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలకు, ఆసుపత్రిలో అందించే అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో కూడిన సేవలకు ఓ తార్కాణం అన్నారు.మలక్‌పేట్ యశోదా హాస్పిటల్‌లో దేశంలో కెల్లా అత్యున్నతమైన ప్రమాణాలతోకూడిన ఆధునిక వైద్య సాంకేతికతతో,అత్యంత క్లిష్టమైన సమస్యలను పరిష్కరించే నిపుణుల బృందం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## విద్యతోనే అని రంగాల్లో విజయం సాధించవచ్చు




**ప్రజాపక్షం/బీబీనగర్ :** విద్యతోనే రాజకీయ, ఉద్యోగ రంగాల్లో విజయం సాధించవచ్చని సీఐ ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల కేకేజిఎస్ ఉన్నత పాఠశాలలో జరిగిన విద్యార్థులతో రాజకీయ క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. పాఠశాల కరస్పాండెంట్ కె.వి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు రాజకీయ అవగాహన కోసమే క్యాబినెట్ సమావేశాలు ఏర్పాటు చేసినట్లు రాబోవు రోజుల్లో విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, బీబీనగర్ ఎస్ఐ రమేష్, రియల్ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ నాగలక్ష్మి, పాఠశాల ప్రిన్సిపల్ బిఎస్‌కే రాజు, ప్రధానోపాధ్యాయురాలు భవాని తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జానపద ఉత్సవాలను జయప్రదం చేయండి




**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఆగస్టు 20, 21, 22 తేదీల్లో రామన్నపేటలో జరిగే జిల్లా జానపద సాంస్కృతిక ఉత్సవాలను జయప్రదం చేయాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహా అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాల ప్రజా చైతన్య ప్రవాహం ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో గ్రామీణ కళలను తట్టి లేపే విధంగా జానపద సాంస్కృతిక ఉత్సవాలు రామన్నపేటలో నిర్వహించడం శుభపరిణామమన్నారు. ఈ ఉత్సవాలకు జానపద వృత్తి కళాకారులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. డబ్బుతోపాటు కులం, మతం, ప్రాంతం, లింగ రూపాల్లో దోపిడి ఇంకా రాజకీయ ఆదిపత్యం చెలాయిస్తుందన్నారు. అనంతరం జానపద సాంస్కృతిక ఉత్సవాల ఆహ్వాన సంఘం కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, అధ్యక్షులుగా కూరెళ్ళ నరసింహాచారి, సలహాదారుగా మేక అశోక్ రెడ్డి, కార్యదర్శిగా ఈర్లపల్లి ముత్యాలు, కోశాధికారిగా గంటెపాక శివకుమార్, ప్రచార కార్యదర్శిగా కందుల హనుమంతులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాంపల్లి రమేష్, ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవ్వారి గోవర్ధన్, రాష్ట్ర కమిటీ సభ్యులు దేశపాక రవి, నాయకులు జల్లెల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశం, మండల అధ్యక్ష, కార్యదర్శులు మేడి పృద్వీ, శివకుమార్, నరసింహా, తుర్కపల్లి నరేష్, రాధారపు మల్లేశం పాల్గొన్నారు.

## స్వయం వ్యాపారంతో అభివృద్ధి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** స్వయం వ్యాపారంతో జీవితంలో అభివృద్ధి చెంద వచ్చని మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో నర్ర వెంకటేష్ నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ మిని మార్ట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు గంధం సురేష్, మంగ్య నాయక్, విప్పలపల్లి జితేందర్ యాదవ్, బొడ్డుపల్లి శంకర్, అందుగుల వెంకటేష్ పాల్గొన్నారు.



## తీరిన లోవోల్టేజి సమస్య

**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మున్సిపాలిటీలోని అయ్యప్ప నగర్ , సర్ధార్ కాలనీ వాసులు 5సంవత్సరాలుగా లోవోల్టేజి సమస్య సమస్యతో బాధపడుతున్నారు. ఇట్టి విషయాన్ని ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకుపోక వెంటనే స్పందిన రాజగోపాల్‌రెడ్డి విద్యుత్ అధికారులతో మాట్లాడి హైదరాబాద్ రోడ్‌లో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించి అయ్యప్ప నగర్, సర్ధార్ కాలనీ వాసులకు లోవోల్టేజి సమస్య లేకుండా చేయించారు.నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్సఫార్మర్‌ను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజా వెంకటేశ్ యాదవ్ ,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు , మాజీ సర్పంచ్‌లు కల్మికొండ పారిజాత జనార్ధన్ , నల్లగంటి మల్లేశం పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో భాగస్వాములవ్వాలి

**ప్రజా పక్షం/నల్లగొండ టౌన్:** నేరాలను నియంత్రించడంలో ప్రజలంతా భాగస్వాములవ్వాలని నల్లగొండ రూరల్ ఎస్ఐ సైదాబాబు సూచించారు. గురువారం నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ మండల పరిధిలోని బిల్డింగ్ లు, షాపింగ్ కాంప్లెక్స్ లు, దుఖాణాల్లో, రద్దీ ప్రదేశాల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఇందులో స్వచ్ఛంద సంస్థలు, గ్రామపెద్దలు భాగస్వామ్యం అవ్వాలని నేరాలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడానికి సులభతరం అవుతుందని చెప్పారు. కొత్తవ్యక్తులు, అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100కు కానీ,నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712670177కు కానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

## బిసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** బీసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలని రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్,రాష్ట్ర ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని గడియారం సెంటర్లో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాబినేట్ సమావేశంలో ఎన్నికల ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో 42 బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మపలికి బీ సీ లఓట్ల ద్వారా గద్దెనెక్కి నేడు కాలయాపన చేస్తున్నారని వారు ఆరోపించారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో 42 బీసీలకుఅవకాశం ఇవ్వాలని కోరారు. ఈ నెల 15న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే మహాధర్నకు పార్టీలకు అతీతంగా రాష్టం లోని బి.సి సామాజిక ప్రజాప్రతినిధుల బీసీ సంఘాలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోవర్కింగ్ ప్రసిడెంట్ దేవి రవీందర్, రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్,సుప్ప ప్రకాష్,వల్లూరి వీరేష్,నవీన్ సాగర్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన నాయకులు



**ప్రజాపక్షం/బీబీనగర్ :** ఇటీవల తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన వాకిటి రామకృష్ణారెడ్డిని గురువారం బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కనక బోయిన గోపాల్ భూపాల్, సుబ్బరామిరెడ్డి, కనక బోయిన నవీన్‌లు న్యాయమూర్తి నివాసంలో కలిసి శాలువా మెమోటోతో ఘనంగా సన్మానించారు.

# భక్తిశ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు





**ప్రజాపక్షం/తుంగతుర్తి:** గురుపౌర్ణమి అనేది గురువులను పూజించే ఒక పవిత్రమైన రోజు అని బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో గురుపూజోత్సవం సందర్భంగా బిజేపి మండల అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు అయ్యప్ప గురు స్వాములను ఘనంగా శాలువాలతో సన్మానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు కాప రవికుమార్, మల్లెపాక సాయిబాబా, వేల్పుల బంగారు రాజు, కూర శంకర్, చాడా మంజులరెడ్డి, గాజుల మహేందర్, భూతం సాగర్‌యాదవ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాలవరపు సంతోష్, కాసం మల్లయ్య, ఓరుగంటి అంతయ్య, పురుషోత్తం, మేనేని మాధవరావు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గురు పౌర్ణమి వేడుకలను మిర్యాలగూడ రైల్వే కాలనీలోని శ్రీసాయిదత్త ఆశ్రమంలో గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి. తెల్లవారుజామున ఆలయంలోని శ్రీనాగసాయి విగ్రహానికి, దత్తాత్రేయ విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 11గంటలకు శ్రీషిరిడిసాయి పల్లకి ఉత్సవం జరిపారు. మధ్యాహ్న హారతి అనంతరం 5వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, సోమన్న, జగన్నాధరావు, శ్రీనివాస్‌బాబు, జానకిరాముడు, అంజిబాబు, విక్రమ్, రవి, కిరణ్, పద్మ, శారద, అరుణ, కల్యాణి, భవాని, సుకన్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నందికొండ:** గురు పౌర్ణమి సందర్భంగా గురువారం నాగార్జునసాగర్ లోని పలు దేవాలయాలలో ప్రత్యేక అభిషేకాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించారు నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో



ఆధ్యాత్మిక పారాయణ కార్యక్రమాలు నిర్వహించి భక్తులు అర్చక గురువులైన రాధాచార్యులు, రామానుజాచార్యులు, వెంకటాచార్యులను ఘనంగా సన్మానించారు. పైలాన్ కాలనీలోని మార్కండేయ స్వామి దేవాలయంలో అర్చకులు ఉప్పల శ్రీపాద శాస్త్ర ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించగా,కృష్ణ తీరాన ఉన్న దత్తపీఠంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

**ప్రజాపక్షం/ హాలియా:** గురు పూర్ణిమ వేడుకలను హాలియాలోని సాయిబాబా ఆలయంలో కన్నుల పండువగా నిర్వహించారు. గురువారం ఉదయం సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి హాలియాలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు షిరిడి సాయిబాబా కు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేపట్టారు. ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ప్రత్యేక పూజల అనంతరం భక్తులతో కాసేపు ముచ్చటించారు. గురు పూర్ణిమ సందర్భంగా సాయిబాబా ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి, కర్నాటి లింగారెడ్డి, వెంపటి శ్రీనివాస్, భగవాన్ నాయక్, సక్రు నాయక్, తేలప్రోలు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## అనుబంధ సంఘాల సమావేశం

**ప్రజాపక్షం/గుండాల;** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు రూ. 6000, వితంతు, ఒంటరి మహిళలకు రూ. 4000ల పెన్షన్ పెంపు కొరకు మంద కృష్ణ మాదిక పిలుపు మేరకు ఈనెల 22న నిర్వహించనున్న అనుబంధ సంఘాల భారీ సమావేశాన్ని ప్రతి ఒక్క సంఘం తరుపున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా హెల్పింగ్ సొసైటీ అధ్యక్షులు సింగారం రమేష్ పిలుపునిచ్చారు.

## శ్రీ చైతన్య పాఠశాలకు అనుమతి మంజూరు

**ప్రజాపక్షం/హాలియా:** హాలియా పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ చైతన్య పాఠశాలకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసినట్లు పాఠశాల ఇంచార్జ్ షేక్ యాస్మిన్ ఒక ప్రకటనలో తెలిపారు.అనుమతి పత్రాన్ని మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తికి గురువారం అందజేశారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు గమనించి పాఠశాలలో అడ్మిషన్లు పొందవచ్చని పేర్కొన్నారు. తమ పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు, అధికారులు తోడ్పాటు అందించాలని కోరారు.



## ఓటర్ల నమోదులో బిఎల్ఒల పాత్ర కీలకం

### జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు



**ప్రజాపక్షం/నూతన్‌కల్:** ఓటర్ల జాబితాలో బిఎల్‌వోల పాత్ర అత్యంత కీలకమని సూర్యాపేట అదనపు కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిఎల్‌వోల శిక్షణ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరికి వినియోగించుకునేలా చేయడంలో బూత్‌స్థాయి అధికారుల కృషి అభినందనీయమని అన్నారు. సమర్ధవంతమైన ఓటర్ల జాబితా నిర్వహణకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 35 పోలింగ్ స్టేషన్‌లకు సంబంధించిన బిఎల్‌వోలు శిక్షణ కార్యక్రమం నిర్వహించి, ఎన్నికల నియమాలు ఓటర్ నమోదు ప్రక్రియ పంపిణీ విధానం, అప్లికేషన్ వినియోగం వంటి అంశాలపై నిపుణులు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, నాయబ్ తహసిల్దార్ వంశీరాజ్, శిక్షణ నిపుణులు, రెవిన్యూ సిబ్బంది, బిఎల్‌వోలు పాల్గొన్నారు

## కష్టపడిన వారికి పదవులు దక్కుతాయి

**ప్రజాపక్షం/నూతన్‌కల్:** ఈనెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కోరారు. గురువారం మండల కేంద్రంలోని ఉమాదేవి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. పార్టీలో కష్టపడిన వారికి పదవులు దక్కుతాయని, విభేదాలు లేకుండా కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు మం డల నుండి మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, మహిళ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ జన్నారెడ్డి, వివేక్‌రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని అన్ని గ్రామాలలో నేడు 3 ఫేజ్ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని. 132/33 కేవి సబ్ స్టేషన్‌లో కొత్త ట్రాన్స్ ఫార్మర్ మరియు కొత్త బస్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ అధికారి నర్సింహాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని అజ్జలాపురం గ్రామంలో మేగవత్ లచ్చిరాం నాయక్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు సోమవారం ఉదయం మరణించారు విషయం తెలుసుకున్న గ్రామ యువకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని కోరుతూ గ్రామస్తుల అధ్వర్యంలో అంత్యక్రియల కోసం రూ.54,500లు,50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం, ఆయన సతీమణి మేగవత్ రేణుక, కొడుకు, కూతుర్లకి అందజేశారు. ఈ కార్యక్రమం లో మేగవత్ చందు నాయక్. ముద్దం శ్రీధర్ మేఘవత్ వేణుకుమార్ మేఘవత్ రమేష్. కిషన్ జైపాల్ గోపాల్ లక్ష్మణ్ రమేష్ శంకర్ దేవేందర్ పాల్గొన్నారు.

## విద్యా సేవారత్న పురస్కారానికి ఎంపికైన బాలరాజు



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండలం కొత్త తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ముద్దాడ బాలరాజు విద్యా సేవా రత్న పురస్కారానికి ఎంపికయ్యారు. బోధన విధానాల విశ్లేషకునిగా, ఉత్తమ ఉపాధ్యాయునిగా సేవలందిస్తూ జాతీయ స్థాయి సెమినార్లలో పాల్గొని నూతన విద్యా విధానాలపై సూచనలు చేస్తూ, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకై సామాజిక మాధ్యమాలలో అవగాహన కల్పిస్తున్న బాలరాజు కృషిని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు హైదరాబాద్‌కు చెందిన ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్ ఫౌండేషన్ అధ్యక్షులు డా. ఆలూరి విల్సన్ గురువారం తెలియజేశారు.

## దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల పరిధిలోని రుద్రాయిగూడెం గ్రామానికి చెందిన దొంతినేని భగవంతురావు గత కొన్ని రోజుల క్రితం మరణించగా గురువారం దశదినకర్మ సందర్భంగా దొంతినేని భగవంతురావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించిన ఎంఎల్‌ఏ బాలునాయక్. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు హరికృష్ణ, నాయకులు యాదగిరిరావు, దామోదర్‌రావు, శ్రీనివాస్ రావు, హన్మంత్‌రెడ్డి, లోక్య, మహమ్మద్‌అలి, సురేష్, కొండ్, సాయి కుమార్ తదితరులు ఉన్నారు.

## సాగర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గడ్డం సాగర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచి,బాణసంచాలు కాల్చి గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్టి సెల్ మండల అధ్యక్షులు బాలు నాయక్ ,యువజన కాంగ్రెస్ మాజీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్ ,యువజన కాంగ్రెస్ జిల్లా సహా కార్యదర్శి ధరావత్ హరినాయక్,కాంగ్రెస్ నాయకులు అంజి,కత్తి యాదిగిరి రెడ్డి,సపావత్ రవి నాయక్ పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**-ఐటిడిఏ పిఓ రాహుల్**



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఐటిడిఏ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాల్లోని గిరిజనుల ఆరోగ్యాల పట్ల సంబంధిత వైద్యారోగ్యశాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ పిఓ రాహుల్ అన్నారు. గురువారం తన ఛాంబర్లో ఆ శాఖ మారుమూల సబ్ యూనిట్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున ఆదివాసీ గిరిజనులు అనారోగ్యాల పాలవుతుంటారని, ముందస్తుగా గ్రామాల్లో పర్యటించి వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు చేయాలన్నారు. ఏజెన్సీ పరిధిలోని 113 సమస్యాత్మక గ్రామాల్లో పారిశుధ్య పరంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో జ్వర పీడితులు ఉన్నటు తెలితే అలాంటి వారిని పిహెచ్‌సిలకు తరలించాలన్నారు. గ్రామాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్లముందు మురికినీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందు కోసం పంచాయితీ సిబ్బంది సహకారం తీసుకోవాలన్నారు. విధుల పట్ల సిబ్బంది అశ్రద్ధ వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పిహెచ్‌సిల పరిధిలో సరిపడా మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్య సిబ్బంది అంతా స్థానికంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ విజయలక్ష్మీ, ఏడిఎం హెచ్ఓ డా. చైతన్య, మలేరియాధికారి డా.స్పందన, వివిధ మండలాల మెడికల్ సబ్ యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపులకు సముచితస్థానం కల్పించాలి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** జనాభాలో సింహ భాగంగా ఉన్న మున్నూరు కాపులకు రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ తెలిపారు. గురువారం 27వ డివిజన్ మున్నూరు కాపు నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం శ్రీనివాస నగర్‌లో జరిగింది. ఈ సమావేశానికి గుండాల కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్నూరు కాపులకు రాజకీయ పార్టీలు సముచిత స్థానం కల్పించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలన్నారు. లేని యెడల తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు.కొత్తా సీతారాములు మాట్లాడుతూ మున్నూరు కాపులకు సముచిత స్థానం కల్పించిన వారికే తమ మద్దతు ఉంటుందన్నారు. మున్నూరు కాపులంతా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మెంతుల శ్రీశైలం, మలిశెట్టి వెంకటేశ్వర్లు, కనకం జనార్ధన్, యర్రా అప్పారావు, తోట వీరభద్రం, రవి, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, నవీన్, కోశాధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

**- బంగారు అభరణాలు రికవరీ**




**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** ఖమ్మం నగరంతో పాటు ఖానాపురం హవేలీ పరిధిలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని టూటౌన్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఇందుకు సంబంధించి టూటౌన్ సిఐ బాలకిషన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నగరంలోని రేవతి సెంటర్‌కు చెందిన దొన్‌వాన్ ప్రేమ్‌కుమార్ ఇటీవల కాలంలో వరుస చోరీలకు పాల్పడ్డాడని జనవరిలో మామిళ్లగూడెం వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోరీ చేసి నగదు అపహరించగా ఫిబ్రవరిలో సర్దార్‌పటేల్ స్టేడియం సమీపంలో నడిచి వెళ్తున్న వ్యక్తిని అడ్డగించి వంటిపై ఉన్న బంగారు అభరణాలను తస్కరించాడని వెల్లడించారు. ఏప్రిల్ మాసంలో ద్వారకానగర్‌లోని ఓ ఇంట్లో చోరీ చేయగా ఖానాపురం పరిధిలోని వరదయ్య నగరలో ఓ అపార్ట్‌మెంట్‌లో వరుస చోరీలు చేసి నగదు, బంగారు ఆభరణాలను దొంగిలించి పారాఠైయ్యాడని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు టూటౌన్, ఖానాపురం పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. నిందితుని ఆచూకీ కోసం బృందాలుగా ఏర్పాడి గాలిస్తున్న తమకు బుధవారం సాయంత్రం బైపాస్ రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న ప్రేమ్‌కుమార్‌ను నిలువరించి తనిఖీ చేయగా అతని వద్ద బంగారు ఆభరణాలు ఉండగా పొంతనలేని సమాధానాలు చెప్పడంతో స్టేషన్‌కు తరలించి విచారించగా చోరీల విషయం బయటపడిందని తెలిపారు. నిందితుడు గతంలో పలు పోలీసుస్టేషన్‌లలో చోరీ కేసులో జైలుకు వెళ్లి బెయిల్‌పై బయటకు వచ్చి తిరిగి చోరీలు చేస్తున్నట్లు తమ విచారణలో తెలిందన్నారు. నిందితుని నుంచి రూ.7,50,000 విలువ చేసే 155 గ్రాముల బంగారు అభరణాలు స్వాధీనం చేసుకుని కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

# సమాజానికి దిక్సూచి గురువులే




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** సమాజం కు దిక్సూచి గురువులేనని నేలకొండపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. మండలంలోని సింగారెడ్డిపాలెం, నేలకొండపల్లి గ్రామాలలో గురు పౌర్ణమి సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్, కళ్యాణం నాగేశ్వరరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, ఎలిగేటి గిరి, గెల్లా నాగసాయి, కందరబోయిన గోపి పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా



**ప్రజాపక్షం/ఖమ్మం టౌన్ :** తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు ఇవ్వాల్సిన పెండింగ్ రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించలేదని ఆయన విమర్శించారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం క్రింద రాష్ట్రంలో 13 లక్షల మంది ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని వారికి గత ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు కలిపి రూ. 8,158 కోట్లు ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రైవేటు కళాశాలల్లో విద్యా సంస్థలు విద్యార్థులకు ఫీజులు ప్రభుత్వం ఇవ్వడం లేదనే సాకుతో విద్యార్థుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తక్షణమే ఫీజుల బకాయిలు విడుదల చేయకుంటే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, తుడుం ప్రవీణ్, నాయకులు రాజు, వెంకటేష్, వరుణ్, మణికంఠ, వినోద్, సాయికుమార్, భవాని, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత



**ప్రజాపక్షం/పాల్వంచ :** ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత కొత్తగూడెం పర్యటనలో భాగంగా గురువారం పాల్వంచలో పర్యటించారు. స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కో ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపల్లి కనకేష్, కాలేరు సింధు తపస్విలను కలిశారు. అనంతరం పెద్దమ్మతల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం అర్చకులు ఆమెకు ఆశీర్వచనం ఇచ్చి అమ్మవారి శేషవస్త్ర ప్రసాదములను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామూర్తి , కార్యకర్తలు తదితరులున్నారు.

# విద్యుత్ అధికారుల పొలం బాట



**ప్రజాపక్షం/పాల్వంచ :** రైతులు, ప్రజలు విద్యుత్ ప్రమాదాలు నివారణ పై అవగాహన కలిగి ఉండాలని డిఈ ఎస్. క్రిష్ణ అన్నారు. మండల పరిధి పాండురంగాపురంలో విద్యుత్ అధికారులు గురువారం పొలం బాట నిర్వహించారు. ఈ సందర్భంగా గృహాలు , మోటార్లు విద్యుత్ ప్రమాదాలు, నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎర్తింగ్, కెపాసిటర్ బ్యాంకుల ప్రాముఖ్యతలపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రమాదాలు సంభవించినపుడు 1912 అను నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు. రైతుల నుండి ఎలాంటి రుసుములు లేకుండా వ్యవసాయ పంపు సెట్ల మీటర్ లోడింగ్ తీసుకుంటారని పేర్కొన్నారు. అనంతరం ఓఅండ్ఎం సిబ్బంది విద్యుత్ లైన్‌ల లోపాలను సరిచేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఏడిఈ. రహీముల్ హుస్సేన్, రూరల్ ఏఈ. రవీందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతగుర్తిలో పర్యటించిన జెడ్‌పి సిఇఒ



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** మండల పరిధిలోని చింతగుర్తి గ్రామంలో జెడ్పి సిఈవో దీక్షారైనా పర్యటించారు. గురువారం జెడ్పి సిఈవో దీక్షారైనా చింతగుర్తి గ్రామంలో పర్యటించి డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్దిదారులను కలిశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించాలని తెలిపారు. దశల వారీగా లబ్దిదారుల ఖాతాల్లో ప్రభుత్వం ఐదు లక్షలు జమ చేస్తుందన్నారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుకను ఉచితంగా అందించాలని తెలిపారు. అవసరమైన మేరకు కూపన్లు జారీ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి లబ్దిదారులకు అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అశోక్‌కుమార్, పంచాయతీరాజ్ డిఈ కె. శ్రీనివాసరావు, హౌజింగ్ ఏఈ పుష్ప, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్, మాజీ సర్పంచ్ తమ్మిని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి



**ప్రజాపక్షం/పినపాక:** మండల పరిధిలోని ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం గురు పౌర్ణమి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా షిరిడి సాయి బాబా ఆలయాన్ని ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం నుంచి ఆలయంలో కాగడ హారతి, సుప్రభాతం, అభిషేకం, సాయంకాల హారతి తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ఆవరణ కిటకిటలాడింది. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ప్రసాద్ శర్మ, చిన్నారులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో కవల పిల్లల జననం



**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** అశ్వారావుపేట మండలం వినాయకపురం గ్రామానికి చెందిన గర్భవతి కోడె లక్ష్మీకి పురిటి నొప్పులు రాగా అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడ గైనకాలజిస్ట్ మౌనిక ఆమెను పరిశీలించి సాధారణ కాన్పు అవ్వకపోవడంతో ఎమర్జెన్సీ ఎల్ఎస్‌సిఎస్ ఆపరేషన్ చేసి ఇద్దరు కవలలకు పురుడు పోశారు. ఇద్దరు కవలలలో ఒకరు బాబు 2.5కేజీ, ఒకరు పాప 2.3 కేజీలు ఉన్నట్లు, పిల్లలిద్దరూ ఆరోగ్యం ఉన్నట్లు వైద్యులు మౌనిక తెలిపారు. అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ప్రారంభం అయినప్పటి నుండి కవల పిల్లలు పుట్టడం ఇదే మొదటిసారి. ఈ కార్యక్రమంలో మత్తు డాక్టర్ శివరామకృష్ణప్రసాద్, నర్సింగ్ ఆఫీసర్ సుజాత, ఎఎన్ఎం స్వరూపారాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన గిరిజన విద్యార్థుల చదువులు


**- ఐటిడిఏ పిఓ రాహుల్**




**ప్రజాపక్షం/భద్రాచలం :** ఉద్దీపకం పుస్తకాల ద్వారా గిరిజన విద్యార్థుల్లో చదువులు పునాది గట్టిగా పడుతోందని, పదాలు గుర్తించ గలుగుతున్నారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ అన్నారు. గురువారం స్థానిక బిఇడి కాలేజీలో ఏహెచ్ఎస్, ఏపిఎస్, జిపిఎస్ పాఠశాలల్లో పని చేస్తున్న ఎస్‌జిటి ఉపాధ్యాయులకు ఉద్దీపకం వర్క్‌బుక్ 2 పై ఇంగ్లీష్ మీడియంలో నిర్వహించిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని పిఓ జ్యోతిప్రజ్వలన చేసి సరస్వతిదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు కనీసం సామర్థ్యాలు అర్థమయ్యే రీతిలో సీనియర్ ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు తీసుకుని వర్క్‌బుక్ తయారు చేసినట్లు తెలిపారు. ఈ పుస్తకాల వల్ల విద్యార్థుల చదువులు కొంత వరకు మెరుగుపడ్డాయని అన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు దృష్టి సారించి చదివించాలన్నారు. మన నిర్ణయం మూలంగా విద్యార్థుల జీవితాల్లో వెలుగు నిండితే మనపడ్డ కష్టానికి ప్రతిఫలం దక్కినట్లే అన్నారు. అనంతరం బిఇడి, డిఇడి కళాశాల గదులను ఆయన పరిశీలించి మైనర్ రిపేర్లలకు ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని ఇఇని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిడి మణెమ్మ, బిఇడి కాలేజీ ప్రిన్సిపల్ వీరునాయక్, ఏసిఎంఓలు రమేష్, శ్రీరాములు, వరబాబు, శంకర్, మోతిలాల్, జిసిడిఓ అలివేలు మంగతాయారు. ఏపిఎస్ జిపిఎస్ పాఠశాలల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# 'వామ్మో' వైరా కార్గో పార్సిల్..

**-సమయపాలన ఎక్కడ..?**
**-అంతా మా ఇష్టం అంటున్న సిబ్బంది**




**ప్రజాపక్షం/వైరా:** వైరా బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన కార్గో పార్సిల సర్వీస్ నిర్వహణలో సమయపాలన పాటించడం లేదంటూ కార్గో సేవలు పొందేవారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్గో పార్సిల్ కోసం వెళ్లిన వారి పట్ల అక్కడ ఉన్నవారు కాంట్రాక్టర్ దురుసుగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణ సైతం వినిపిస్తున్నాయి. ఈ బస్టాండ్‌లో కార్గో నడిపిస్తున్న నిర్వాహకులు వచ్చిన పార్సిల్‌కి పది రూపాయలు అదనంగా తీసుకుంటున్నారని పలువురు తెలుపుతున్నారు. డెలివరీ అయిన పార్సిల్‌కు ఫోన్ చేసి ఆచారం కూడా తెలపడం లేదని ఎవరైనా సమాచారం అడిగితే ఎలాంటి సమాధానం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కార్గోలో వచ్చిన పార్సిల్ తీసుకుపోవడానికి వచ్చిన వారు గంటల తరబడి అక్కడ ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎవరైనా ఎందుకు ఇంత లేటుగా వస్తున్నారు. ఇంత సమయం వృధా చేస్తున్నారు అని అడిగితే అంత మా ఇష్టం ఎప్పుడైనా వస్తాం ఎప్పుడైనా పోతామంటూ అంటున్నారని పలువురు తెలుపుతున్నారు. ఇటీవల కాలంలో రైస్ బ్యాగును పోగొట్టారు. రైస్ బ్యాగ్ పోయిన విషయం బస్టాండ్‌లో ఉన్న అధికారులు అందరికి తెలుసని సమాచారం. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారు వైరా బస్టాండ్ నందు కార్గో సర్వీస్ సమయపాలన పాటించకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు పడటంతో పాటు గంటల తరబడి వేచిచూడడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పూలు పార్సిల్ వారు బస్టాండ్ వద్ద ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసలు కార్గో సమయపాలన ఏమిటి, ఎప్పటి నుంచి ఎప్పటివరకు ఉండాలి. కార్గో సర్వీస్ ప్రజలు పట్ల ఏ విధంగా ఉండాలి. ప్రజలకు సేవలు అందించే కార్గో ప్రజలను ఇబ్బందిపెడుతుంటే ప్రజలకు ఇంకేం నమ్మకం ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వైరా బస్టాండ్‌లోని కార్గో సేవలపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉద్యాన పంటల సాగు లాభదాయకం



**ప్రజాపక్షం/పెనుబల్లి:** జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎంవి. మధుసూదన్ గురువారం పెనుబల్లి మండలం లోని గంగదేవిపాడు, అగ్రహారం గ్రామాల్లో పర్యటించారు. గంగదేవిపాడు లో సాగుచేస్తున్న కూరగాయలు, పండ్లు, ఆయిల్ పామ్ తోటలు చూసి సంప్రదాయ పంటలు కాకుండా వైవిధ్యమున్న పంటలు సాగు చేస్తూ లాభాలు గడుస్తున్న రైతులను అభినందించారు. తర్వాత కూరగాయల సాగులో చేపట్టవలసినచర్యలను, ప్రభుత్వం అందించే రాయితీలను వివరించారు. రైతులు సంఘటితంగా ఉండి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ నీ ఏర్పాటు చేసుకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. అనంతరం అగ్రహారం లో చేపట్టిన ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ లో పాల్గొని రైతులందరు లాభదాయకమైన ఆయిల్ పంట సాగు చేపట్టాలని మొక్కల పెంపకంకి, డ్రిప్ పరికరాలను ప్రభుత్వం రాయితీ పై సరఫరా చేస్తుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి నగేష్, ఆయిల్ ఫెడ్ డిఎం శంకర్, ఫీల్డ్ ఆఫీసర్ నాగలక్ష్మి , రైతులు పాల్గొన్నారు.

## నీట్‌లో ర్యాంక్ సాధించిన విద్యార్థికి సన్మానం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండాకు చెందిన లకావత్ నాగేశ్వరరావుశారద కుమారుడు లకావత్ సాయిచరణ్‌సింగ్ ఆల్ఇండియా నీట్ ఎస్‌టీ క్యాటగిరిలో 1114ర్యాంక్‌ను సాధించాడు. ఆ విద్యార్థిని టిపిసిసి రాష్ట్ర క్యాంపెన్ కన్వీనర్, ఆల్ఇండియా బంజార సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ రామ్మూర్తి నాయక్ శాలువతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ధరావత్ భారతి తదితరులు ఉన్నారు.

# దమ్ము చక్రాలతో రోడ్లు ధ్వంసం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో మండల ప్రధాన రహదారికి అనుసంధానంగా ఉన్న బీటీ రోడ్లు దమ్ము చక్రాలతో ధ్వంసం అవుతున్నాయి. దీంతో రోడ్లన్నీ అధ్వానంగా మారుతున్నాయి. కొందరు నిర్లక్ష్యంగా రోడ్లపై రాత్రిపూట తిప్పుతూ పగులు పొలాల్లో ట్రాక్టర్ డ్రైవర్లు యాజమాన్యులు రోడ్లను ధ్వంసం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మండల పరిధిలోని కల్లూరు టు లోకవరం, ముచ్చారం, కల్లూరు టు బత్తులపల్లి, చెన్నూరు వెన్నవల్లి, మర్లపాడు, వెంకటాపురం , ఎర్రబోయినపల్లి, చంద్రుపట్ల, ఎర్ర బంజర, కొర్లగూడెం, పేరువంచ తదితర గ్రామీణ రహదారులన్నీ పర్యవేక్షణ లోపంతో కొందరు వ్యక్తులు ధ్వంసం చేస్తున్నారు. అధికారుల కన్నులు గప్పి రాత్రి రోడ్లపై పగలు, పొలాలలో ఉంటూ ప్రభుత్వ రహదారులను ధ్వంసం చేస్తున్నారు. ఆ విధంగా ప్రభుత్వానికి నష్టపరుస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు నిఘా పెట్టి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చెరువులు, వ్యవసాయ బోరులు, నేలబావులు ఆయకట్టు పరిధిలో ముమ్మరంగా వరి నాట్లు, కొనసాగుతుండగా దమ్ముచేస్తూ ధ్వంసం చేస్తున్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**-కిటకిటలాడిన సాయిబాబా ఆలయాలు**



**ప్రజాపక్షం/ఖమ్మం :** గురు పౌర్ణమి వేడుకలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు. గురువారం భక్తులతో సాయిబాబా ఆలయాలు కిటకిటలాడాయి. ఉదయం నుంచి సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా ఆలయాల వద్ద భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఖమ్మం మామిళ్లగూడెంలోని సాయిబాబా ఆలయంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కరుణగిరి, కవిరాజ్ నగర్, గాంధీచౌక్ తదితర ప్రాంతాల్లోని అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# వంశీ చందర్‌రెడ్డిని కలిసిన కట్ల రంగారావు



**ప్రజాపక్షం/వైరా:** ఖమ్మం సంజీవరెడ్డి భవనంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీ చందర్‌రెడ్డిని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, కట్ల నాగరాజు, రేవర్ల నాగేశ్వరరావు, బండ్ల కృష్ణ తదితరులు కలిసి కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో సమయంలో పార్టీని అంటిపెట్టుకొని ఉన్నవారికి పార్టీ, ప్రభుత్వ పదవుల్లో అవకాశం కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# నగర దీపికలను సన్మానించిన ఎఐటియుసి



**ప్రజాపక్షం/కల్లూరు:** నూతనంగా కల్లూరు పురపాలక సంఘం ఏర్పాటుతో మండలంలోని ఏడు గ్రామాలకు చెందిన ఐకెపి వివో ఏలు మున్సిపాలిటీ లోకి రావడంతో వారిని ఐకెపి వివో ఏలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి గత 22 సంవత్సరాలుగా ఐకెపి వివో ఏలు కలిసి మెలిసి ఉండటంతో వారు మండలంలో ఐకెపి చేసిన సేవలను గుర్తుకు చేసుకుంటూ సన్మానించారు. నగర దీపికలు కుమారి, రమాదేవి, ఫాతిమా, శివ నాగలక్ష్మి, పుల్లమ్మ, సునీత, పుష్ప, తదితరులతో పాటు ఐకెపి వివోఏలు వేము నాగమణి, ఏఐటీయూసీ నాయకులు వేమురాంబాబు, దామాల దయాకర్ తదితరులు సన్మానించారు. సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా స్వయం సహాయక సంఘాలలో ఆర్థికంగా రుణాల అందిస్తూ మహిళలను బలోపేతం చేయడానికి కృషి చేశారని, విద్య, వైద్య, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత విషయాలతో మహిళలను చైతన్యవంతం చేశారని పేర్కొన్నారు. నగర దీపికలుగా వెళ్లిన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించి వారికి ఆర్థికపరమైన సలహాలు, సూచనలు అందించాలని కోరారు.

# ట్రిబుల్ ఐటిలో సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



**ప్రజాపక్షం/వైరా:** ఖానాపురం గ్రామంలో షేక్ నాగుల్‌మీరా, జాన్‌బి కుమార్తె షేక్ జమీనా రెబ్బవరం స్కూల్ నందు చదివి పదో తరగతిలో 563 మార్కులు సాధించి బాసర ట్రిబుల్ ఐటి సీటు సాధించిన సందర్భంగా ఖానాపురం యుపిఎస్ స్కూల్ నందు సన్మానించారు. అనంతరం స్కూల్ హెడ్‌మాస్టర్ కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఏడో తరగతి వరకు ఖానాపురంలో చదివి అనంతరం ట్రిబుల్ ఐటి సీటు సాధించడం ఖానాపురం గ్రామానికి గర్వకారణమని ఇప్పటివరకు ఈ గ్రామం నుండి ఏ విద్యార్థి ట్రిబుల్ ఐటి సాధించలేదని జమీనాను అభినందించడం జరిగింది. ఇలాంటి అమ్మాయికి జన్మనిచ్చినందుకు తల్లిదండ్రులకు కూడా అభినందనలు తెలియజేస్తూ పై చదువులు చదివి మంచి పేరు ఉద్యోగం సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.

# బ్యాంకింగ్ సేవలపై విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం/ మధిర :** మడుపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మడుపల్లిశాఖ మేనేజర్ శ్రీరామ్ ప్రసాద్ అవగాహన కల్పించారు. గ్రామంలో దాదాపు 98శాతం ఖాతాదారులను కలిగి ఉండి అన్ని రకాల బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు మేనేజర్ తెలిపారు. సేవింగ్స్ ఖాతాలు, కరెంట్ ఖాతాలు తదితర అంశాలతోపాటు విద్యార్థులకు సైతం స్కాలర్‌షిప్ అకౌంట్లను చాలా సులభమైన పద్ధతిలో ఇస్తున్నామని, కేవలం రూ.456కే జీవిత బీమా సౌకర్యాన్ని కూడా ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం తోట నర్సింహారావు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ వేమిరెడ్డి నాగలక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.